


:: మందరపు వెంకటేశ్వరరావు :

ఉదయం పదిన్నర దాటకుండా రామారావును ఆఫీసుకు పంపే వరకూ భార్య సీతకు ఊపిరి సలపదు ఆ రోజు కాస్త ఆలస్యమైనందుకు కస్సుబుస్సుమని వెళ్ళాడు. అతను వెళ్ళిన తరువాత కొంచెం విశ్రాంతి తీసుకొని అత్తగారి దగ్గర ఆడుకొంటున్న చంటిపిల్లవాణ్ణి అందుకొన్నది సీత. పిల్లవాణ్ణి అందిస్తూ ముసలావిడి కోడల్ని చూసి "ఏమే అమ్మాయ్. ఇలా కూర్చో" అన్నది.

అత్తగారికెదురు కూర్చుంటూ "ఏం అత్తయ్యా!" అని అడిగింది సీత.

తల్లి కూర్చోగానే పిల్లవాడు తల్లి ఒడి నుంచి విడిపించుకొని నాయనమ్మమీదకు ప్రాకుకు వెళ్ళాడు. పిల్లవాణ్ణి తొడమీద కూర్చోబెట్టుకొని, తల నిమురుతూ ముసలమ్మ కోడలితో "నాకు మనఊరికి వెళ్ళాలని ఉందే" అని అన్నది.

"అక్కడఎవరున్నారని వెళతారు?" ఎవరున్నారని?ఎవరు లేకపోవడమేమిటి? ఊరుఊరందరికీ మీ మామగారన్నా, మన కుటుంబమన్నా. ఎంత గౌరవం. ఎంత ఆదరం."

"అదికాదత్తయ్యా, మనకంత కావలసిన చుట్టాలెవరున్నారనిఅన్నాను.అత్తగారు ఒక్క నవ్వు నవ్వి ...." వాళ్ళను మించిన చుట్టాలెవరే? అలాంటి వూరు వదలి ఈపట్నవాసానికి వస్తామని ఎప్పుడైనా అనుకొన్నామా, ఈకుళాయినీళ్ళు కుళ్ళు కొంపలు, ఇళ్ళలో రామరావణ యుద్ధాలు – అబ్బ వొళ్ళు కంపరమెత్తుతున్నది. తెల్లారగట్లేలేచి. అలా గోదావరిలో రెండు మునుగులు మునిగి గోవిందారామా అనుకొంటూ ఇంటికి వస్తూ దారిలో ఎదురైన వాళ్ళను పలకరించి వారి కష్టసుఖాలు మనం, మన కష్టసుఖాలు వారు వింటుంటే ఎంతో బరువు దిగిపోయినట్లుండేది. అందరూ ఆప్తుల మల్లే అనిపించే వారు" అంటూ పూర్వస్మృతులను నెమరువేస్తూ కోడల్ని చూసి ఇలా అన్నది ముసలావిడ." రాత్రి కల వచ్చిందే అమ్మాయ్. ఒక ముత్తయిదువ గోదావరి లోంచి [illegible] బకువచ్చి. 'ఈవూరు వదలి ఎన్నాళ్ళయింది! ఇంకా ఇక్కడకు రావాలనిలేదా? రా! వెంటనే బయలుదేరి వచ్చేయ్' అని చెప్పింది"

'మీరెప్పుడూ అదే ధ్యాసతో ఉంటే కలకూడ అలాగే వచ్చింది.

"కాదే! కాదు. ఆ గోదావరి తల్లి నన్ను రమ్మని పిలుస్తున్నది. ఎందుకో! ఏమో! వెళ్ళాలి తప్పదు. అబ్బాయితో చెప్పు. ఒప్పించు"

"బాగుందండోయ్ మీ అబ్బాయిని నేను ఒప్పించేదేమిటి?" అన్నది సీత.

"కాదంటే మరి! ఎంత తల్లినయినా పెళ్లానివి. బెల్లానివి."

"ఆఁ మీ అబ్బాయి ఎంత బెల్లంలా చూసుకొనేది. మీకే తెలుసు"

వాడేం తక్కువ చేశాడే! పువ్వుల్లో పెట్టి పూజిస్తుంటేను. నీపుణ్యమా యిది ముందు నువ్వుకదుపు తర్వాత నేనడుగుతాను" అన్నది ముసలమ్మ.

"అలాగే లెండి అత్తయ్యా" అని పిల్లవాణ్ణి అందుకోబోయింది. వాడు అంతాగ్రహించినట్లు నాయనమ్మ మొహం

బిక్కు బిక్కుమని చూస్తూ చాపిన తల్లి చేతులను విదిలించికొట్టి "నాయనమ్మ డొక్కలో ఇరుక్కుపోయాడు" చూశారా అత్తయ్యా! రానంటున్నాడు. వీణ్ణి వదలి ఎలా వుంటారు?" అన్నది సీత. "నా నాయనను కూడా తీసుకువెళ్ళనుపే! పిల్లవాణ్ణి వడిలోకి లాగుకుంటూ అన్నది ముసలమ్మ.

"అంపరికంటే ముందు మీఅబ్బాయి బెంగపెట్టుకొంటారేమో అది చూడండి. ఆఫీసునుంచివస్తూనే 'అమ్మా అమ్మా' అని ఇల్లంతా కలయదిరుగుతాడు."

"అన్ని బెంగలు బాపేదానివి-నువ్వున్నావుకదే! ఆఫీసు నుంచి వచ్చేసరికి రంభలా తయారై ఎదురుగా వెళ్ళావంటే తల్లినీ, తండ్రినేకాదు. తాతా ముత్తాతల్నికూడా మరచిపోతాడు" బోసి నోటి ముత్యా లొలకబోస్తూ అన్నది ముసలమ్మ.

"మీరెప్పుడూ ఇంతే" అని నవ్వుతూ వెళ్ళిపోయింది సీత.

"అత్తయ్య ఊరికెళ్ళాలంటున్నారు" ఆ రాత్రి భర్త స్నానం చేస్తుండగా వీపు తోముతూ అన్నది సీత.

"ఏవూరు?"

"మనవూరే"

"ఇప్పుడెందుకూ?" అన్నాడు రామారావు. ఆమాటలలోని తీవ్రతను గ్రహించిన సీత సమాధానం చెప్పకుండానే వెళ్ళిపోయింది.

సీత వడ్డిస్తుండగా రామారావు భోజనం చేస్తున్నాడు. వంటింట్లోంచి వసారాలోకి వెళ్ళే గుమ్మానికావల ముసలావిడ కూర్చుని ఉన్నది. మజ్జిగ కలుపుతూ తల్లినిచూసి "ఏం అమ్మా! ఇప్పుడూరికెందుకూ?" అని ప్రశాంతంగా ప్రశ్నించాడు రామారావు ఆ అవకాశం కోసమే నిరీక్షిస్తున్న తల్లి లేచి వంటింట్లోకి వస్తూ "ఏమోరా అబ్బాయి ఎందుకో. ఏమిటో. ఎప్పుడూలేంది ఇప్పుడుమనస్సు ఊరికే పీకుతూన్నది. ఒక్కసారి వెళ్ళి వస్తారా" అన్నది. "కలసంగతిచెప్పండి అత్తయ్యా" అని కోడలు మాట అందించింది. "కలేమిటమ్మా?" అడిగింది అమ్మనే అయినా. భార్య వంకచూశాడు రామారావు. అత్తగారికి వచ్చిన కలను గురించి చెప్పిందిసీత. "ఓస్. ఇంతేనా" అంటూ చెయ్యి కడుక్కుని లేచాడు. "పుట్టింది ఆఊరే మెట్టింది ఆఊరే, గుప్పెడు మట్టికూడ ఆఊళ్ళోనే వేయమని ఆపరాత్పరుణ్ణి వేడుకొంటున్నాను. నన్ను వెళ్ళనివ్వరా నాయనా. వెళ్ళమని ఎవరో తొందరచేస్తున్నట్టుగా ఉంటున్నదిరా" అన్నది ముసలావిడ.

### రిపోర్టు

స్టేషన్ మాస్టర్: "హంతకుడు ప్లాట్ ఫారం మీద వున్నాడు. రైలు రాగానే పెట్టెలుఏక్కాడు. బాకుతో పొడిచి పెద్దమనిషిని హత్య చేశాడు. అవతలి వైపునుండి దిగి రైలుబద్దెలు దాటి పారిపోవడం ద్వారా రైల్వే నిబంధనలను అతిక్రమించారు.

"అవేం మాటల తయ్యా! వెళ్ళినా పది రోజులుండి తిరిగి రానే వస్తారు" అన్నది సీత.

రెండు చేతులూ ఆకాశం వైపు చూపిస్తూ "ఏమో అంతా ఆయన అనుగ్రహం" అన్నది ముసలావిడ.

"ఈ రెండు నెలలూ పోనియవమ్మా? తర్వాత చూద్దాం" అంటూ రామారావు గదిలోకి వెళ్ళిపోయాడు.

ఆరోజు సాయంత్రం ఆఫీసు నుంచి వస్తూ ఒక యువకుణ్ని వెంటబెట్టుకు వచ్చాడు రామారావు. వస్తూనే తల్లిని పిలిచి "సుబ్బారావే" అని పరిచయం చేశాడు.

"ఏవమ్మా పిన్నీ బాగున్నారా!" అని పరామర్శించాడు ఆ వ్యక్తి. ముసలావిడ అతన్ని పరికించిచూస్తూ ఎవరా అని జ్ఞాపకం తెచ్చుకొంటున్నది. "మనఊరు మహాలక్ష్మిపిన్నిగారి పెద్దబ్బాయి" అని తెలియ జెప్పాడు" రామారావు.

"ఓరి నువ్వురా సుబ్బిగా! ఎంతవాడి వయ్యావు! అమ్మ బాగుందా? నాన్న పోయాట్ట! తమ్ముళ్ళు బాగున్నారా? పెద్ద చెల్లెలు కాపరానికి వెళ్ళిందా? అక్కకు ఎందరు పిల్లలు" ఈ ప్రశ్నల పరానికి సమాధానాలు చెప్పాడు. ఆఊరి వారిని పేరు పేరున అడిగి యోగక్షేమాలు తెలుసుకొంది.

"పట్నంవెళ్ళితే పిన్నిని చూడకుండా రావద్దని మరీమరీ చెప్పింది అమ్మ" అన్నాడు సుబ్బారావు.

"అవున్నాయనా మహాలక్ష్మి మనసే అటువంటిది. కులాలు వేరైనా ఒక తల్లి బిడ్డలాగ తిరిగేవాళ్ళం" పూర్వస్మృతులతో ముసలావిడ వొళ్ళు పులకరించింది.

"ఇదిగోరా మావాడు" కొడుకును చూపించాడు రామారావు. "అచ్చం నీ పోలికేరా!" పిల్లవాడి బుగ్గ గిల్లుతూ అన్నాడు సుబ్బారావు. "అమ్మనుకూడా తీసుకు రాలేక పోయావురా?" సుబ్బారావును ముసలమ్మ అడిగింది. "అమ్మకు ఆవూరే స్వర్గం. ఎక్కడకూ కదల నంటుంది." అన్నాడు నవ్వుతూ సుబ్బారావు.

"ఆ ఊరు ఈఅమ్మకూ స్వర్గమేరా! మొన్నటినుంచీ అక్కడకు రావాలని పలవరిస్తోంది" అన్నాడు రామారావు.

"అవున్రా చచ్చిపోయేముందు మీ అందర్నీ చూడాలని ఉంది" అన్నది.

"అమ్మకూడా చూడాలంటున్నది. నేను రేపే ప్రయాణం. నాతో రావమ్మా పిన్నీ" అన్నాడు సుబ్బారావు ఆప్యాయంగా.

ముసలావిడ కొడుకువంక చూసింది. కొడుకు సుబ్బారావు వంకచూసి ఊరుకున్నాడు.

తల్లినీ కొడుకునీచూసిన సుబ్బారావు "ఏరా నాతో పంపడానికేం? పదిరోజు లుండి వచ్చేస్తుంది" అని రామారావుతో అని, ముసలావిణ్ని చూసి "రేపుసాయంత్రం బండికి వీలుగా వుంటుంది. ప్రయాణమై సిద్ధంగా ఉండవమ్మా" అన్నాడు. "ఇప్పుడు కాదురా" అని సమాధానం చెప్పాడు రామారావు. ఏడిశావుగాని— రేపు సాయంత్రం అలా స్టేషన్‌కు తీసుకురా టిక్కెట్లు టౌను బుక్కింగ్ ఆఫీ

సులో తీసుకొంటానులే" అని లేచాడు సుబ్బారావు. సుబ్బారావును అంతదూరం సాగనంపివచ్చి "అయితే ప్రయాణంకా అమ్మా" అన్నాడు రామారావు తల్లితో.

ముసలావిడిలేని ఇల్లు బావురు మంటున్నది. చంటిపిల్లవాడు నాయనమ్మ కోసం గదులన్నీ తిరిగి వెళ్ళి చూసి వస్తున్నాడు. కాపురానికి వచ్చిన అయి దేళ్ళనుంచీ అనుక్షణం అత్తగారిఅడుగు జాడలలో తిరుగుతున్న సీతకు ఏదో పెద్ద వెలితి ఏర్పడినట్లనిపిస్తున్నది, ఆఫీసు నుంచి వస్తూ అలవాటు ప్రకారం తల్లిని ఒకటి రెండుసార్లు పిలిచాడు రామారావు. పొరపాటు తెలుసుకొని తనలో తానే నవ్వుకొనేవాడు. "అమ్మ ఇంటి కెంత నిండు! అమ్మ లేకపోతే" అనే ఆలోచన వస్తే గుండె దడదడ కొట్టుకొనేది.

ముసలావిడ వెళ్ళి అప్పుడే పదిరోజు లయింది. ప్రొద్దుట భార్యకుచేసిన వాగ్దానం ప్రకారం సాయంత్రం ఆఫీసునుంచి వస్తూ తల్లిని త్వరలో పంపించవలసిం దని సుబ్బారావుకు ఉత్తరం వ్రాశాడు,

దిగులుగా కూర్చున్న సీత భర్తను చూసి "ఏమండీ ఇవ్వాళ్ళయినా ఉత్తరం వ్రాశారా?" అని అడిగింది.

"వ్రాశానుగాని ఇంతలో పంపిస్తారా అని" అన్నాడు రామారావు.

"ఏమండీ రాత్రి పీడకలవచ్చినప్పటి నుంచీ నాకెందుకో దిగులుగా ఉంది" అని చెబుతుండగా సీతకళ్ళలో నీళ్ళు గిర్రున తిరిగాయి.

"సీత మొహంచూసిన రామారావుకు గుండె పిసికినట్లయింది. "నాకూ నిన్నటి నుంచీ అమ్మను చూడా లనిపిస్తున్నది సీతా! ఏమీ తోచడంలేదు. బాబిగాడు కూడా బెంగపెట్టుకొన్నట్లున్నాడు. సెలవు దొరికినా బాగుణ్ణు"

అవునండీ. మనంకూడా వెళ్ళి పది రోజులుండి అంతాకలసి వచ్చేదాం"

"ప్రయత్నిస్తాను" అన్నాడు రామా రావు.

మహాలక్ష్మమ్మ గారింటిముందు బండి వచ్చి ఆగేసరికి వీధిలో ఆడుకొంటున్న పిల్లలు వచ్చి బండిచుట్టూ మూగారు. రామారావు బండిదిగి, పిల్లవాణ్ని అందు కొన్నాడు. సీత దిగుతుండగా మహా లక్ష్మమ్మగారువచ్చి "వచ్చావా నాయనా" అని రామారావును పలకరించింది. బండి దగ్గరకు వచ్చి సీత చెయ్యి పుచ్చుకొని "రా అమ్మా మీ కోసం ఒకే పరివ తింతలు" అన్నది.

"అత్తయ్య ఎక్కడ!" అని అడిగింది సీత. "రేపుగాని రారనుకున్నాం. టెలి గ్రాపు మధ్యాన్నమే అందిందన్నమాట" రామారావును చూస్తూ, మహాలక్ష్మమ్మ గారన్నారు.

"టెలిగ్రాం ఏమిటి?" ఆశ్చర్యపోతూ అడిగాడు రామారావు.

"టెలిగ్రాపు అందలేదూ? అమ్మకు నలతగా వుంటే నిన్న అబ్బాయి ఇచ్చాడు" ఈ పిడుగుపాటుకు రామా రావుకు నోటమాటరాలేదు. "ఏం జబ్బు? ఎలా ఉన్నారు? ఎక్కడ ఉన్నారు?" అని ఆత్రంగా ప్రశ్నించింది సీత.

"రాండి ఈ వీధిగదిలోనే ఉంది." అంటూ మహాలక్ష్మమ్మ ముందు దారి

తీసింది.

మగతగా మంచానికి అంటిబెట్టుకు పోయివున్న ముసలమ్మను చూసి, కొడుకు కోడలు దిగాలుపడి పోయారు. మెల్లగా సీత మంచం దగ్గరకు వెళ్ళి కాళ్ళదగ్గర కూర్చుని కాళ్ళునొత్తుతూ "అత్తయ్యా అత్తయ్యా" అని పిలిచింది.

ముసలావిడ బరువుగా కళ్ళు తెరచి మళ్ళీమూసుకొని ఒక మూలుగు మూలిగింది. చంకనున్న చంటివాణ్ణి దింపి, తలదగ్గర కూర్చుని, తల్లి నుదుటిమీద చేయివేసి "అమ్మా" అని పిలిచాడు ఆసుఖస్పర్శకు ముసలావిడకు తెలివి వచ్చింది.

"నాయనావచ్చావుట్రా. సీతఎక్కడ! సమయానికి వచ్చారు. చూడననుకొన్నాను. ఇంక నేను బతకనురా!" అన్నది ఆయాసపడుతూ ముసలావిడ.

కట్టలు త్రెంచుకు వస్తున్నవిచారాన్ని ఆపుకొంటూ "అత్తయ్యా! మీ వంట్లో ఎలా వుంది." అని ప్రశ్నించింద సీత.

---

**జుట్టు ఊడిన కారణం**

డాక్టర్: అమ్మా! మీ శిరోజాలు అలా ఎందుకు ఊడిపోతున్నాయి.

ఆమె: వర్రీ అండీ. వర్రీ!

డాక్టర్: దేన్ని గురించి?

ఆమె: జుట్టుఊడిపోతుందని.

---

ముసలావిడ కాళ్ళు నెమ్మదిగా ఎత్తి కోడలితొడమీద చాపుకొంటూ' వచ్చావా అమ్మాయి? బాబిగాడేడే?" అని నెమ్మదిగా అడిగింది.

బాబిగాడు మంచం కోడుపట్టుకొని నాయనమ్మను రొమ్ముమీద తట్టి లేపుతున్నాడు. పిల్లవాడి తల నిమురుతూ "నా బాబిగాడేడే" అని కళ్ళు తెరచి చూసింది. "మహలక్ష్మి ఇంకనాకేబెంగా లేదే. ఆ వదాత్పరుడిప్పుడు నన్ను తీసుకుపోతే బావుణ్ణు" అంటుండగా ముసలమ్మ కంఠం రుద్ధమైపోయింది మళ్ళీ మగత వచ్చింది.

మహాలక్ష్మమ్మగారు రామారావును చూసి "ఏమీలేదు నాయనా మొన్నకాస్త భారంగా ఉందంది, చెబుతున్నా వినక గోదావరికివెళ్ళి స్నానంచేసి వచ్చింది. సాయంత్రానికి దగ్గూ, జ్వరమూ ఆరాత్రి చాలా కంగారుపడ్డాం. నిన్న కాస్త తెరిపిగా ఉన్నట్టుండి రాత్రి మళ్ళీ కంగారు చేసింది. చూపులయినా అందవేమో అని భయపడిపోయాం. మీరూ అదృష్టవంతులే అదీ అదృష్టవంతురాలే" అని చెప్పింది.

రామారావు లేచి వీధి అరుగుమీదకు వెళ్ళి కూర్చున్నాడో లేదో "అత్తయ్య పిలుస్తున్నారు" అన్న భార్య పిలుపుకు అదరిపడిలేచి తల్లి మంచం దగ్గరకు వెళ్ళాడు.

"ఏం అమ్మా? అన్నాడు. "రా నాయనా ఇలా దగ్గరగా వచ్చికూర్చో"

అనికొడుకుచేయి అందిపుచ్చుకొని నుదుటి మీద అదుముకున్నది ముసలమ్మ.

"అమ్మా ఎలా ఉందే"

"వెళ్ళిపోతున్నానురా! మహాలక్ష్మి పిన్నే ఇక నీకు తల్లి"

"నీ కొడుక్కు వచ్చిన భయమేమీ లేదు" అన్నది మహాలక్ష్మమ్మ.

ముసలావిడ కళావిహీనమైన కళ్ళతో అందర్నీ ఒక్కసారి పరికించింది.

ఆయాసం ఆపుకుంటూ నెమ్మదిగా "నా....య....నా" అని పిలిచింది.

"ఇక్కడే ఉన్నానమ్మా" అన్నాడు రామారావు.

కొడుకు చేతిని నుదట అదిమిపెట్టిన చెయ్యి కలవకాడలాగ పక్కకు వాలి పోయింది.

"అత్తయ్యా! అమ్మా!" అని ఒక్కసారే బావురు మన్నారు కోడలూ, కొడుకూ.

"ఇంకెక్కడి అమ్మ నాయనా" అని విచారంగా కూలబడింది మహాలక్ష్మమ్మ.

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ" అని ఎవరో తన హృదయ తంత్రులు కదల్చినట్లయింది రామారావుకు.

"అయ్యో! అమ్మ ఎంత ధన్యురాలు. నేనెంత మందభాగ్యుణ్ణి" అనుకొంటూ కన్నీళ్ళు కండువాతో ఒత్తుకొన్నాడు రామారావు. ★

## వినికిడి సాధనం

డాక్టరు: ఏమమ్మా, నువ్వు గర్భవతివైనావు సందేహంలేదు.

స్త్రీ: దయవుంచి నాకు ఒక హియరింగ్ ఎయిడ్ (వినికిడి సాధనం) కొని పెట్టండి. ఇప్పటికి 11 మంది పిల్లలు, నేనిక కనలేను.

డాక్టర్: హియరింగ్ ఎయిడ్ దేనికి?

ఆమె: నా భర్త రోజూ అర్ధరాత్రి కొంచెం త్రాగివచ్చి పక్కలో పడుకొని – "ఏం నిద్రపోతావా? కాస్త మాట్లాడుకొందామా ?" అంటాడు. వద్దన్నా వినిపించదు. నిద్రపోదామన్నా వినిపించదు. పిల్లలు పుట్టినపుడల్లా ఓ చిరునవ్వు నవ్వుతాడేకాని నా మాట వినిపించుకోడు, అందుకని వినికిడి సాధనం.